
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 25 మార్చి 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- రూ.వందల కోట్ల విలువైన భూములను పరిశ్రమలకు కట్టబెట్టారు
- కోట్ల విలువైన భూముల్ని రూ.25 లక్షల చొప్పున ఎలా ఇచ్చారు
- ఈ వ్యవహారాన్ని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లా
- పెన్షన్ రూ.4 వేలకు పెంచి ఎప్పుడు ఇస్తారో చెప్పాలి

# కొత్త ఫించన్లు ఎప్పుడు?

## బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి



కలంజ్యోతి, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.4 వేలకు పెంచి ఎప్పుడు ఇస్తారో చెప్పాలి బీజేపీ శాసన సభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా భూముల కేటాయింపు, పింఛన్లు, పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి, హైడ్రా విధానం, మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 'వందల కోట్ల ముడుపులు తీసుకుని 25 లక్షల చొప్పున భూములను పరిశ్రమలకు అప్పనంగా కట్టబెట్టారు. దేవాలయ భూములను కూడా పరిశ్రమలకు కేటాయించడం ఎంతవరకు సమంజసం?' అని ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, అయితే గత ప్రభుత్వ తరహాలోనే ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందా అన్నది చూడాల్సి ఉందని అన్నారు. 'కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం ప్రకటించాలి. మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు పింఛన్‌ను రూ. 4,000కి ఎప్పటి నుంచి పెంచుతారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి," అని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, "పంచాయతీ కార్యదర్శులు ప్రతి నెలా 20,000 నుండి 30,000 రూపాయలు జేబులోంచి ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలను కూడా అందించకుండా వారిపై భారమోపుతోంది. దీనివల్ల వారు అప్పుల్లో కూరుకుపోతున్నారు,' అని చెప్పారు. హైడ్రా విధానం ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా హైడ్రాపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తుచేశారు. "హైడ్రాకు ఫిర్యాదు చేస్తే కనీసం రసీదు కూడా ఇవ్వడం లేదు. హైకోర్టు ఇప్పటికే పలుసార్లు హైడ్రాకు మొట్టికాయలు వేసింది. పేద, మధ్య తరగతి ప్రజలే హైడ్రా లక్ష్యమా?" అని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును ముందుకు తెచ్చే ముందు ప్రభుత్వానికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. 'మేనిఫెస్టోలో లేని మూసీ ప్రాజెక్టును ప్రభుత్వం ఎందుకు అమలు చేయాలని నిర్ణయించింది? అప్పులు కడుతున్నామని చెబుతున్న ప్రభుత్వం మూసీ ప్రక్షాళన ఎలా చేస్తోంది?' అని నిలదీశారు.

- కాంగ్రెస్ పాలనలో రైతుల తిప్పలు
- మైనార్టీల కోసం కొట్లాడేది బీఆర్ఎస్సే
- కాంగ్రెస్ ఇస్తామన్న తులం బంగారం ఏమైంది
- రంజాన్ తోఫాలు ఎందుకియ్యడం లేదు
- రేవంత్ సర్కారుపై కవిత ప్రశ్నల వర్షం
- బాన్సువాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

# రేవంత్ ప్లేట్ మోడ్ సీఎం

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




2లో


## ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలు

# నిరంతరంగా కొనసాగించాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకానికి ఆదేశం
- కేంద్ర అనుమతులపై సీఎం దృష్టి

3లో





## పరీక్ష కేంద్రాల తనిఖీ

**కలంజ్యోతి, జగిత్యాల:** పదోతరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం రోజున జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ ప్రైవేట్ హై స్కూల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లోని ఆయా రూములను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి. పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్టీసీ డీఎంగా కల్పన



**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా డిపో మేనేజర్ గా కల్పన నియమితులయ్యారు. ఇందులో భాగంగా సోమవారం ఆమె డిపో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆర్టీసీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు ఆమెకు ఆర్టిసి సిబ్బంది, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.



## రోడ్డు ఆక్రమణలపై చర్యలు

**కలంజ్యోతి, నిర్మల్ :** గత కొన్నాళ్లుగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులు వివిధ వ్యాపారాలతో ఆక్రమణలకు గురయ్యాయి. ఫలితంగా రోడ్లపై ప్రయాణించేవారు తీవ్ర అసౌకర్యాల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో సోమవారం చర్యలు చేపట్టారు. రోడ్డుపైకి విస్తరించిన వ్యాపారాలను తొలగించి, ఇకపై రోడ్లను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయన వెంట నిర్మల్ సీఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# రేవంత్ ఫ్లైట్ మోడ్ సీఎం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కలంజ్యోతి, బాన్సువాడ :** రేవంత్‌రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం.. 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా పాలన నడుస్తున్నదా.. లేక ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్నదా? అని కవిత ప్రశ్నించారు. ఈ సీఎం ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తెచ్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాన్సువాడలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆయేషా ఫాతిమా, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పదేండ్లలో కేసీఆర్ సర్కారు మైనార్టీల సంక్షేమానికి అండగా నిలిస్తే, 15 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇచ్చే తోఫాలు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం కోసం పెట్టిన బడ్జెట్‌లో కనీసం 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదన్నారు.

**మత ఘర్షణలు..**

కేసీఆర్ అధికారంలో ఉన్న పదేండ్లలో ఒక్క మత ఘర్షణ జరగలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకో మత ఘర్షణ చోటు చేసుకున్నదని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సీఎం ఏ ఒక్కరోజైనా సమీక్షించిన పాపాన పోలేదన్నారు. జైనూరులో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ, ముస్లింల ఇండ్లను దహనం చేసినా రేవంత్‌రెడ్డికి పట్టించుకునే తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు కూడా తీసుకోలేదన్నారు.

**రైతుల గోస పట్టని సర్కారు..**

కేసీఆర్ సర్కారు పుష్కలంగా సాగునీరు ఇవ్వడంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపించేదని కవిత గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ పాలనలో ఎండుతున్న పొలాలు చూసి రైతులు గోస పడుతుంటే ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తాను హైదరాబాద్ నుంచి బాన్సువాడ నియోజకవర్గానికి వస్తుంటే దారి పొడువునా రైతులు ఆపి తమ కష్టాలను చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సాగునీటి కష్టాలు వచ్చాయని, కేసీఆర్ హయాంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండే అని రైతులు తెలిపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సాగునీటి రంగాన్ని నీరుగార్చిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. రేవంత్ సర్కార్ ఇస్తామన్న రైతుబంధు ఇవ్వలేదు.. బోనస్ కొంత మందికే ఇచ్చిచేతులు దులుపుకొన్నదని విమర్శించారు. రైతులు అన్నీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారన్నారు.

**ఇఫ్తార్‌కు ఇంటికొస్తే పోచారాన్ని అడుగండి..**

'పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రభుత్వానికి సలహాదారుడు అయ్యిండు. ఆయన ఏం సలహాలు ఇస్తున్నారో రం జాన్ పండుగ సందర్భంగా మీ ఇంటి కో, మీ కాలనీకో వస్తే ప్రశ్నించండి. మైనార్టీ గురుకులాలు కేసీఆర్ హయాంలో ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయో పోచారంను అడుగండి' అని కవిత అక్కడున్న వారికి సూచించారు. బాన్సువాడకు సాగునీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే పోచారం మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.





### ఇథనాల్ ఉద్యమంలో పెట్టిన

## కేసులను ఎత్తివేయాలి

### బీజేఎల్పీ నేత ఏలేటి

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమించిన రైతులపై కేసులను ఎత్తివేయాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారు.ఈ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల గ్రామంలో ప్రజలకు, పంటపొలాలకు ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేసారన్నారు. రైతు ఉద్యమానికి ప్రభుత్వం దిగివచ్చి ఫ్యాక్టరీని రద్దు చేస్తామని ప్రకటించింది, కానీ ఈ ఉద్యమంలో అనేక మంది మహిళలు, రైతులు, గ్రామ ప్రజలపై పోలీసులు కేసులు నమోదుచేశారన్నారు. తక్షణమే నమోదైన కేసులన్నీ కొట్టివేయాల్సిందిగా అసెంబ్లీలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రస్తావించారు. అమాయక ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సహాయక చర్యలను వేగంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేకించి, సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎస్‌ను (చీఫ్ సెక్రటరీ) ఆదేశించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి, ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై తాజా సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన సహాయక చర్యల పురోగతిని అధికారులు సీఎం ముందు వివరించారు. రాష్ట్రంలో సహాయ చర్యలు నిరంతరంగా కొనసాగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేయడం, ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని చీఫ్ సెక్రటరీని సీఎం రేవంత్ ఆదేశించారు. దీనివల్ల సహాయ చర్యలు మరింత సత్వరంగా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలకు సంబంధించి కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు త్వరగా తీసుకోవాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సహాయక చర్యలు మరింత సమర్థంగా అమలయ్యేలా కేంద్రంతో సమన్వయం చేసుకోవడం కీలకం అని ఆయన అభిప్రాయ పడ్డారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలను మరింత మెరుగ్గా అమలు చేయడానికి ఎక్స్పర్ట్ కమిటీ సూచనలను అనుసరించాలని సీఎం సూచించారు. రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రణాళికాబద్ధంగా కొనసాగించేందుకు నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాలని అధికారులను సీఎం ఆదేశించారు. సహాయక చర్యల్లో ఏ మాత్రం అలసత్వం లేకుండా బాధితులను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం పెంచుకుని, సహాయక చర్యలను వేగవంతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తున్నదని, ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యత ఇస్తూ వెంటనే సహాయ చర్యలు అందుబాటులోకి తేవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.





# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## దరువు అంజన్న

- పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవచేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయ మన్నారు. ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందన్నారు. ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు, అమెరికాలో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యలో ముందంజలో రాణిస్తున్న రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రమాదేవి, రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.







### ధరణి దరఖాస్తుల సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు. ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం రానున్న రబీ ప్యాడి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు సౌకర్యం కల్పించాలని మి పరిధిలోని ఐకెపి కేంద్రాలను సందర్శించి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసిల్దార్లకు ఆదేశించారు.




### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

# సన్నాహక సమావేశం

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలనగర్ సామ్రాట్ హోటల్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ జిల్లా సన్నాహక సమావేశ కార్యక్రమం జరిగింది. పీసీసీ కోఆర్డినేటర్ ఇంచార్జ్ లుగా చౌహన్ శివ, కృష్ణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు కొలన్ హనుమంత్ రెడ్డి, బండి రమేష్, వజ్రష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సత్యం శ్రీరంగం, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# స్వరూపకు బెస్ట్ ఆశవర్కర్ అవార్డు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** టీబీ వ్యాధిగ్రస్తులకు విశిష్ట సేవలు అందించినందుకు గానూ ఆశకార్యకర్త బోయిని స్వరూప సోమవారం కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా 'బెస్ట్ ఆశా వర్కర్ అవార్డు' అందుకున్నారు. ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా, డీఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందుల సమక్షంలో వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది స్వరూపను అభినందించారు.



## ఆశా వర్కర్లు అరెస్ట్

**కలంజ్యోతి, మల్యాల :** ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కరించాలంటూ అసెంబ్లీ ముట్టడించేందుకు హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలను సోమవారం ఉదయం కొండగట్టు సమీపంలో అడ్డుకొని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారందరినీ మల్యాల పోలీసు స్టేషన్ కు తరలించారు . ఈ అరెస్ట్ ల పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు .




## క్షయవ్యాధిపై అవగాహన

**కలంజ్యోతి, మల్యాల :**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జరిగిన క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో రోగులకు అవగాహనా కలిపించారు. టీబీ ఎలా వస్తుంది? వ్యాధిని ఎలా గుర్తించాలి? అవయవాలపై ప్రభావం ఎలా చూపిస్తుంది? టీబీ రాకుండా జాగ్రత్తలు, తగు చికిత్స, గురించి చక్కగా వివరించారు. తెమడతో కూడిన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకొని సరైన మందులు వాడినట్లైతే టీబీని అరికట్టొచ్చని సూచించారు.



## ముత్యంపేటలో ఇఫ్తార్ విందు

**కలంజ్యోతి, మల్యాల :**మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ముస్లింలకు మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగా ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, బాలే శ్రీనివాస్, కొండబత్తిని అనిల్ కుమార్, తాళ్ల హరినాథ్ భాగస్వామ్యంలో ఇఫార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం అధ్యక్షుడు వలి మహామ్మద్, షాజహాన్, జమీల్, అజ్జు, సల్మాన్, అస్లాం, అసిఫ్, షేక్ వలి, బాషుమియా, దర్వేష్, రజాక్, షమీమ్, అక్తర్, అఖిల్, సయ్యద్ సమీర్, సల్మాన్, రఫీక్ పాల్గొన్నారు.




# రాజ్యాంగాన్ని మార్చే ఎత్తుగడలను తిప్పికొడదాం

### నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

**కలంజ్యోతి, నిర్మల్ :** దేశంలోని 145 కోట్ల మంది మనో భావాలను దెబ్బతీసేలా రాజ్యాంగాన్ని మార్చే కుట్రచేస్తున్న బీజేపీ ఎత్తుగడలను తిప్పికొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే 'జై బాపు-జై భీమ్ - జై సంవిధాన్' కార్యక్రమంపై నిర్మల్ జిల్లా కేంద్రంలో నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అహ్దాన్, నిర్మల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ అఫ్సర్ యూసుఫ్ జాహి, ఖానాపూర్ ముధోల్ కో ఆర్డినేటర్ రాంభూపాల్, రుద్ర భాస్కర్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతుందని, దీంతో 145 కోట్ల మంది ప్రజలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రపై గ్రామ గ్రామాన తిరుగుతూ వివరించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు జిల్లా కాంగ్రెస్ నాయకులతో రాజ్యాంగాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఏఐసీసీ నిర్మించిన 20 నిమిషాల నిడివి గల వీడియో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, ఆనంద్ రావుపాటిల్, అబ్దుల్ హాది, పడిగెల భూషణ్, ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్, కొండ శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన, మహిళా, సేవాదళ్ నాయకులు కృష్ణవేణి అల్లూరి, ఎంబడి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణత్యాగాలకైనా సిద్ధం

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించొద్దని డిమాండ్ చేశారు. సిద్దిపేట నుంచి ఎల్కతుర్తి వరకు అన్ని గ్రామాలలో సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాలు ఉన్నందున ముల్కనూరులో కూడా అంబేద్కర్ విగ్రహాన్ని యథావిధిగా ఉంచాలని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితిలో తొలగించొద్దని, తొలగిస్తే ప్రాణత్యాగాలకైనా సిద్ధమన్నారు. కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, మాజీ సమ్మక్క సారలమ్మ చైర్మన్ మాడుగుల అశోక్, మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజు, కన్వీనర్ దాట్ల రాజు, బి ఎస్ పి మండల అధ్యక్షుడు బుసమల్ల రాజు, తాడూరి చిరంజీవి ,మాడుగుల పోచయ్య , గొర్రె సదానందం, గజ్జెల రమేష్, పోగుల శ్రీకాంత్, గడిపె భిక్షపతి, వేముల జగదీష్, చిట్యాల కిరణ్, సీతంపేట భాస్కర్, పాపక్క సీతక్క దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనుమతి లేకుండా అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకోబోమని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.



కలంజ్యోతి 5
మంగళవారం 25.03.2025 General News

# అక్రమ అరెస్టులతో భయపడేది లేదు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పావనిగౌడ్




**కలంజ్యోతి, వేములవాడ :** అక్రమ కేసులు, జైళ్లు తమకు కొత్తేమీకాదని వాటికి భయపడేది లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పావని గౌడ్ స్పష్టం చేశారు. గత నెలలో మల్కపేట రిజర్వాయర్ నుంచి ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండా గ్రామానికి కొబ్బరికాయ, కుంకుమ పసుపు చల్లి కాలువ ద్వారా నీళ్లు ఒకరోజు వదిలినట్లు గుర్తుచేశారు. ఆ ఆశతో రైతులు మోటార్లు కొనుక్కొని ఎదురుచూస్తున్నారని, మరుసటి రోజు నుండి నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందుల మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ప్రశ్నిస్తే వేములవాడ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు తమపై అక్రమంగా కేసు పెట్టినట్లు పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుల చేసిన ఫిర్యాదులో ఈ కాల్వ వేములవాడ నియోజకవర్గానికి చెందింది కాదని, అయినా ఫిర్యాదు చేయడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాకి బాధ్యత గల నాయకుడిగా గుర్తిం చలేకపోవడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనం అని మండిపడ్డారు. రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది పోయి రైతుల గురించి ప్రశ్నించిన తన మీద అక్రమ కేసు పెట్టడం ఏంటని ప్రశ్నిం చారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రతి రోజు తెలంగాణ ప్రజల పక్షాన తె లంగాణ రైతుల పక్షాన వారి గొంతుకై నిలిచి ప్రశ్నిస్తూనే ఉంటానని తేల్చిచెప్పారు. మరి కేసు విషయమై పార్టీ లీగల్ టీం అడ్వకేట్లు లలితారెడ్డి, జూకంటి ఆమృత్ రావు పోలిస్ స్టేషన్ లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ (3) క్లాజ్ ద్వారా నోటిస్ అందుకున్నానని పావని తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్, కందుల క్రాంతికుమార్, గోస్కుల రవి, మారం కుమార్, జోగిని శంకర్, ఆరేపల్లి నరేష్, పసుల ఆంజీ, పోతు అనిల్, ఉమర్, గోపు మధు, పర్వేజ్, రాకేష్, సుంకపాక రాజు, రఫి, సాయి కృష్ణ, సంతోష్, షాహిద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలి

## జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ క్షయ దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఐయంఏ భవన్లో జగిత్యాల ఐయంఏ సహకారంతో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో టీబీ లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు చేయించాలని ముందస్తు పరీక్షల తో క్షయ నివారణ సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాలో 16 గ్రామాలను క్షయ రహిత గ్రామాలుగా గుర్తించామని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు , బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, జ్వరం లక్షణాలు ఉంటే తెమడ పరీక్షలు చేయించాలని అన్నారు. క్షయ వ్యాధికి ఉచితంగా మందులతో పాటు ప్రతి నెల రూ.1000 పోషణ బత్యం అందిస్తున్నామని అన్నారు. క్షయ నివారణ కు కృషి చేసిన వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు, క్విజ్ పోటీలో గెలుపొందిన వైద్య విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ హేమంత్, సెక్రటరీ డాక్టర్ సుధీర్ జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఘనంగా నరసింహాముదిరాజ్

# జన్మదిన వేడుకలు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహ ముదిరాజ్ జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మిత్రులు శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేశారు. తర్వాత మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మీ ఆదర అభిమానాలు ఇలాగే కొనసాగాలన్నారు.



# వృద్ధురాలు మిస్సింగ్



**కలంజ్యోతి ; మల్యాల :** జగిత్యాల కొత్త బస్టాండ్ వద్ద ఈ నెల 21న ఎనగందుల సరోజన (65) ఉదయం 9 గంటలకు కనిపించకుండా పోయింది. ఈ ఏ మేరకు ఆమె కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదుతో జగిత్యాల టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆమెకు కొద్దిగా మతి స్థిమితం లేదని, శనివారం కొండగట్టు ప్రాంతంలో కనబడినట్లు సమాచారం అందగా సంబధీకులు చుట్టూ పక్కల గ్రామాలలో వెతికినట్లు చెప్పారు. ఇంతవరకు ఎలాంటి జాడ దొరకలేదని, ఎవరైనా ఆమెను గుర్తిస్తే వెంటనే 98667 91485, 99089 41522 సంప్రదించాలని పోలీసులు కోరారు.



# బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలో ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా?

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మశెట్టి విజయ్



**కలంజ్యోతి, వేములవాడ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతలేదని లాఠీ రాజ్యమేలుతోందనీ హక్కులకోసం డిమాండ్ల కోసం నిలదిస్తే ఆర్ధరాత్రి అక్రమ అరెస్టుల పర్వం కొనసాగుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, సిరిగిరి రామచంద్రం ఆరోపించారు. సోమవారం తమ డిమాండ్ల కోసం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఆశా వర్కర్ల పోలీసులు ముందస్తు అరెస్టు చేయడానికి వారు తీవ్రంగా ఖండించి బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని కోరారు. ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం అంటే స్త్రీ జాతిని అవమానించినట్టని అన్నారు. ఆశా వర్కర్ల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున మద్దతు తెలుపుదామని తెలిపారు. ఆశావర్కర్ల అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, నరాల శేఖర్,రాంపల్లి రాంబాబు, షేక్ పర్వేజ్, ఉమర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించాలి

## కలెక్టర్ సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బీఎస్ లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ , శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ పాల్గొన్నారు.




# రాజన్న సేవలో జబర్దస్త్ ఫేమ్ అవినాష్

**కలంజ్యోతి, వేములవాడ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం జబర్దస్త్ ఫేమ్ అవినాష్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కను చెల్లించారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొండపర్తి కృష్ణమోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, తోటి మిత్రులు, పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కలిసి రూ.90 వేలను సమకూర్చి, సోమవారం కృష్ణమోహన్ కు అందజేశారు. కార్యక్రమంలో అండం కరుణాకర్ రెడ్డి, బోనగల రమేష్, మెట్టు రమేష్, సాంబయ్య, తోట పవన్, నరిగే శివరాజు, ముంజ జగదీశ్వర్, ప్రదీప్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

